# SOCIAL STUDIES

BEST SOCIAL TEACHER

కృష్ణ గీతిక పబ్లికేషన్స్

CCE MODEL

PROJECT

# FORMATIVE ASSESSMENT RECORD

NAME : K. SAI GEETHIKA REDDY

CLASS : 1X

ROLL NO: 39

SECTION : A

MEDIUM: TELUGU MEDIUM

SCHOOL NAME: ZPP HIGH SCHOOL, GORRIPUDI, E.G.Dt.,

SUBJECT TEACHER NAME: Smt. DEEKSHITULA VANI PRABHA

# PROJECT WORK ప్రాజెక్టుపని

**Priliminary Information/ప్రాథమిక సమాచారం :**

| GRADING | | | |
|---|---|---|---|
| A1 | 10 | C1 | 6 |
| A2 | 9 | C2 | 5 |
| B1 | 8 | D1 | 4 |
| B2 | 7 | D2 | 0-3 |

**Name of the Student/విద్యార్థి పేరు : K. SAI RASHMIKA REDDY**
**Class/తరగతి : IX**
**Roll No./రోల్ నెంబరు : 39**

| | Collection of Data సమాచార సేకరణ | Project Report నివేదిక తయారీ | Presentation ప్రదర్శన | Total Marks మొత్తం మార్కులు | Grade గ్రేడు |
|---|---|---|---|---|---|
| Marks Allotted కేటాయించిన మార్కులు | 03 | 04 | 03 | 10 | |
| Marks Obtained పొందిన మార్కులు | | | | | |

Name of the Unit/యూనిట్ పేరు :

Title of the Project/ప్రాజెక్ట్ పేరు : తొమ్మిదవ తరగతి పాఠ్యపుస్తకము లోని పేజీ నెంబర్ 91 లో ఇవ్వబడిన ప్రాజెక్ట్ వర్క్

Project Number/ప్రాజెక్ట్ సంఖ్య : 3

Type of Project/ప్రాజెక్ట్ స్వరూపం : వ్యక్తిగత కృత్యం

Date of Project assigned/ప్రాజెక్ట్ ఇచ్చిన తేది : 10-10-2017

Date of Project Submission/ప్రాజెక్ట్ సమర్పించిన తేది : 21-10-2017

Name of the Group/గ్రూప్ పేరు :

Members in the Group/గ్రూప్ లోని విద్యార్థుల పేర్లు :

| Sl.No. | Name of the Student/విద్యార్థి పేరు | Work assigned/కేటాయించిన పని |
|---|---|---|
| | | |
| | | |
| | | |
| | | |
| | | |
| | | |
| | | |
| | | |
| | | |
| | | |

## Title of the Project/ప్రాజెక్టు పేరు

మీ ప్రాంతం లో కల ఒక వ్యవసాయ ఆధారిత పరిశ్రమ ను గూర్చి, ఒక ఖనిజ ఆధారిత పరిశ్రమ ని గూర్చి సమాచారం సేకరించండి.

**(తొమ్మిదవ తరగతి పాఠ్యపుస్తకము లోని పేజీ నెంబర్ 91 లో ఇవ్వబడిన ప్రాజెక్ట్ వర్క్ )**

## Introduction/పరిచయం

తూర్పుగోదావరి జిల్లా లో ఏ పరిశ్రమలు ఉన్నాయి, అవి ఏ ముడిపదార్ధాల తో ఉత్పత్తి ని తలపెడతాయి,వాటికి కావలసిన ఇతర ముడిసరకులు ఏ ప్రాంతాల్లో లభిస్తాయి, పర్యావరణ పరమైన జాగ్రత్తలు పాటిస్తున్నాయా లేదా వంటి అంశాలపై అవగాహన సాధించడానికి విద్యార్ధులంతా కలిసి చర్చ,సమాచార సేకరణ ద్వారా గ్రూప్ కృత్యం గా చేపట్టియున్నాము.







## Aim of the Project/ప్రాజెక్టు లక్ష్యం

1. మా ప్రాంతం లో లభించే ముడి పదార్ధాలు మరియు వాటిపై ఆధారపడి ఏ ఏ పరిశ్రమలు నడుస్తున్నాయి తెలుసుకోవడం .
2. ఈ ప్రాంతం పారిశ్రామికం గా అభివృద్ధి చెందినదీ లేనిదీ తెలుసుకోవడం.
3. పర్యావరణ కాలుష్యానికి కారణమైన పారిశ్రామిక వ్యర్ధాలను గూర్చి,
4. పరిశ్రమ లు పాటించవలసిన పర్యావరణ నియమాలను గూర్చి తెలుసుకోవడం నా ప్రాజెక్ట్ లక్ష్యం.

**Collection of Data/సమాచార సేకరణ**

**వ్యవసాయ ఆధారిత పరిశ్రమ :** వ్యవసాయ ఉత్పత్తులపై ఆధారపడిన పరిశ్రమలను వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు అంటారు. ఉదా: వస్త్ర పరిశ్రమ , పంచదార పరిశ్రమ, జనప నార వంటివి .







**చెరుకు గడలు** **విచ్చిన పత్తి కాయలు** **బాగా ఎదిగిన జనుము మొక్కలు**

మాకు దగ్గరలో రామచంద్రాపురం డివిజన్ లో చెల్లూరు లో పంచదార పరిశ్రమ ఉంది .దాని గురించిన వివరాలు మీ ముందు ఉంచుతున్నాను .







**(i) ఈ పరిశ్రమలో ఉపయోగించే ముడిసరుకు** ....చెరుకుగడలు

**(ii) ఉత్పత్తిలో కావల్సిన ఇతర ఉత్పదకాలలో దేనికి రవాణా ఖర్చు కావాలి?**

పంచదార పరిశ్రమ లో ప్రధాన ముడి పదార్థం చెరుకుగడలు .వీటిని పరిసర ప్రాంతాలలోని పొలాల నుండి సేకరిస్తారు. ట్రాక్టర్లు,లారీ ల మీద రవాణా కి వ్యయం బాగానే అవుతుంది. అయితే స్థానికం గా చెరుకుగడలు లభించే ప్రాంతాలలోనే ఈ పరిశ్రమ కేంద్రీకృతం కావడం వలన రవాణా వ్యయం మరీ భరించలేనిదిగా ఉండదు.

**(iii) ఈ కర్మాగారాలు పర్యావరణ నియమాలను పాటిస్తున్నాయా?** పాటిస్తున్నాయి.

a. కర్మాగారం లో పచ్చటి లాన్ పెంచడంతో పాటు దారిపొడవునా అటూఇటూ పెద్ద పెద్ద చెట్ల తో కూడిన గ్రీన్ బెల్ట్ ఉన్నది.
b. పరిశ్రమలో విడుదలయ్యే వ్యర్థ పదార్థాలను రిసైకిల్ చేసే యూనిట్ ఉన్నది.
c. పరిశ్రమలో మిగిలిన వేస్ట్ వాటర్ ని కూడా ఏ చెరువులో కానీ నదిలో కానీ కలపడం లేదు.

**ఖనిజ ఆధారిత పరిశ్రమ ;**

ఖనిజాలు, లోహాలను ముడిసరకులు గా ఉపయోగించే పరిశ్రమలను ఖనిజ ఆధారిత పరిశ్రమలు అంటారు.

కాకినాడ లో కల నవభారత్ వెంచర్స్ వారి ఫెర్రో అల్లోయ్స్ పరిశ్రమని నేను ప్రాతిపదికగా తీసుకున్నాను. ఇది భద్రాచలంలో ఉత్పత్తి యూనిట్ ని నిర్మించింది. వ్యాపారం,ఎగుమతి దిగుమతులకు కేంద్రంగా పోర్ట్ అనుకూలంగా ఉండడం వలన కాకినాడని ఎంచుకుంది.





Bhadradri Ferro alloys limited

**( i ) దీనిలో ఉపయోగించే ప్రధాన ముడి పదార్థాలు : silicates,ఇనుము,మాంగనీస్,క్రోమియం.  వీటి సమ్మేళనం తో తయారైన మిశ్రమ లోహాన్ని రైళ్ళు ,వాహనాల విడిభాగాలు, కార్ పై దొప్ప భాగాలు,స్టీల్ తో తయారు చేసే వివిధ భవన నిర్మాణ సామాగ్రిని తయారు చేయడానికి ఉపయోగిస్తారు.**

**(ii) దీనిలో ఉపయోగించే ఇతర ఉత్పాదకాల లో వేటికి రవాణా ఖర్చు కావాలి?**

దీనిలో ఉపయోగించే ఈ ముడి పదార్థాలలో ఏదీ స్థానికం గా లభించదు. కానీ కర్ణాటక, మధ్యప్రదేశ్ ల నుంచి ముడి సరకుని జల రవాణా ద్వారా దిగుమతి చేసుకుని రైలు వేగన్స్ మరియు లారీ ల ద్వారా ఉత్పత్తి యూనిట్ కి తరలిస్తారు. వీటికి వ్యయం భారీ గానే ఉంటుంది.



silica



ferrus

**(iii) ఈ కర్మాగారాలు పర్యావరణ నియమాన్ని పాటిస్తున్నాయా?**

1. అవుననే చెప్పాలి.
2. పారిశ్రామిక వ్యర్థాల విషయం లో 3 'R's పాలసీ ని పాటిస్తున్నాయి. అనగా reducing,reusing మరియు recycling.
3. పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించే విధంగా డిజైన్ చేసిన అధునాతన పరికరాలను, టెక్నాలజీ ని వాడుతున్నాయి.
4. పర్యావరణ హిత ఉత్పత్తి,పరిసరాల పచ్చదనానికి, సామాజిక భద్రతకు పెద్ద పీటే వేస్తున్నాయి.



**పరిశ్రమ పరిసరాలు**



**రీసైక్లింగ్ పాండ్**

5.పర్యావరణానికి సంబంధించి ISO, 14001: 2004-
6.శక్తీ వినియోగానికి సంబంధించి ISO 50001,2011...సర్టిఫికెట్స్ ని కూడా ఈ సంస్థ పొందింది.

**ముగింపు/ఉపయోగం :**

ఈ ప్రాజెక్ట్ పని వలన పరిశ్రమ లలో ముడిపదార్థాల వాడకం, వాటిని ఎక్కడి నుండి పొందుతారు, ఉత్పత్తి వ్యయం, పరిశ్రమలు పాటించవలసిన పర్యావరణ నియమాలు  వంటి అంశాలపై అవగాహన పొందాను.

**ధన్యవాదములు :**

మా సోషల్ ఉపాధ్యాయిని శ్రీమతి D. వాణి ప్రభ గారికి , మా ప్రధానోపాధ్యాయులకు కృతజ్ఞతలు.




# “BEST SOCIAL TEACHER”
# IS
# THE BEST FRIEND
# FOR ALL THE
# SOCIAL TEACHERS



THE BEST SOCIAL TEACHER WHATSAAP GROUP IS RESTRICTED ONLY FOR SOCIAL STUDIES TEACHERS. IF YOU WANT TO JOIN SEND Y OUR DETAILS NAME, SCHOOL ADDRESS, DISTRICT TO 9492146689

BEST SOCIAL TEACHER

For Copies Contact:
9492146689, 9704334519